RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 126 మంగళవారం, మార్చి 04 2025, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

## కేంద్రమంత్రి సిఆర్ పాటిల్తో సిఎం రేవంత్ భేటీ

- కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఎపి
- తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ



**న్యూఢిల్లీ,మార్చి3:** కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మిగతా 2లో...

# అయోధ్యపై ఉగ్రకుట్ర

## భగ్నం చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ,మార్చి3:**అయోధ్యలోని రామాలయంతోపాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన యా ంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హర్యా నాలోని ఫరీదాబాద్‌లోగల పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్ ఎస్‌టీఎఫ్ తో కలిసి సంయుక్తంగా గుజారాత్ ఏటీఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. టెర్రరిస్టుల టా÷-గ్గ÷ట్‌లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఫరిదాబాద్‌లో అరెస్టయిన టెర్రరిస్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19

మిగతా 2లో...

### సెంటీమీటర్ తవ్వడం

# చేతకాని రేవంత్..

## బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు

- తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఏ ప్రమాదం జరగ్గాకుండా 12 కిలో.మీ తవ్విన చరిత్ర బీఆర్ఎస్‌ది : కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి3:** ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89

మిగతా 2లో...

# 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే

## తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం



**హైదరాబాద్,ఫిబ్రవరి3:** తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలి సిందే. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశారు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజ యవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీపడేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన తర్వాత.. పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీయేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు

మిగతా 2లో...



### ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ

# ఎన్‌కౌంటర్..

**రాయ్‌పూర్, మార్చి 03:** ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ధామ్‌తారి జిల్లాలో ఖల్లారి పోలీస్ స్టేషన్ పరధిలోని మాదగిరి అడువుల్లో సోమవారం ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా.. మరి కొంత మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. అయితే ఈ ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోన్నట్లు తెలుస్తోంది.

మిగతా లో...

# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

## పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితం రెండ్రోజులు పట్టే అవకాశం



**హైదరాబాద్/విజయవాడ,మార్చి3:** తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలుపెట్టారు. అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ను అధికారులు ఓపెన్ చేశారు. ముందుగా బ్యాలెట్ పేపర్లను కట్టలు కట్టనున్నారు. ఈ ప్రక్రియ దాదాపుగా మధ్యాహ్నం 12 గంటల వరకు జరగగా, అసలు కౌంటింగ్ ప్రక్రియ ఆ తర్వాత మొదలు కానుందని అధికారులు చెప్పారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు సాయంత్రం లోగా వెల్లడి కానున్నాయి. అయితే పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ఫలితం రావడానికి మాత్రం 2, 3 రోజుల సమయం పట్టే అవకాశముంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

మిగతా 2లో...

### అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

# ఆనోరా మూవీకి అవార్డులు పంట

-అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక



**లాస్ఎంజిల్స్,మార్చి3:** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండి ంది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా

మిగతా 2లో...

### కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా

# మల్క కొమురయ్య విజయం




**కరీంనగర్, మార్చి 03:** తెలంగాణలోని కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య విజయం సాధించారు. ఇక నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్ టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయాన్ని అందుకొన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. ద్వితీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఈ గెలుపు ఆయన సొంతమైంది. అలాగే వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఇంకా కొనసాగుతోంది. మార్చి 27వ తేదీన తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీలకు ఎన్నికలు జరిగాయి.వాటికి

మిగతా 2లో...

### కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

# జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం

తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

**చెన్నై,మార్చి3:** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపిదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మా( తమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో

మిగతా 2లో...



# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామ న్నారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ

సదరు అటవీ ప్రాం తంలో మావోయిస్టులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారంటూ భద్రత దళాలకు సమాచారం అందిందింది. ఈ సమావేశంలో భారీగా మావోయిస్టులు పాల్గొన్నట్లు తెలియడంతో.. భద్రత సిబ్బంది సదరు అటవీ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ నిర్వహించారు. ఈ విషయాన్ని పసిగట్టిన మావోయిస్టులు వెంటనే స్పందించి.. భద్రతా దళాలపైకి కాల్పులకు తెగబడ్డాయి. దీంతో భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి.. ఎదురు కాల్పులకు దిగారు. ఈ నేపథ్యంలో ఇరు వైపులా హోరాహోరీ కాల్పులు చోటు చేసుకున్నాయి. ఆ క్రమంలో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. అయితే ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టులకు చెందిన శిబిరాన్ని భద్రతా దళాలు ధ్వంసం చేశాయి.

# కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా




సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ మార్చి 3వ తేదీ ఉదయం ప్రారంభమైంది. వాటిలో ఒకటి వరంగల్, ఖమ్మం, నల్గొండకు సంబంధించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఇక 2 ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అదే విధంగా.. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ గ్రాడ్యుయేట్ స్థానానికి సంబంధించిన ఎమ్మెల్సీ కౌంటింగ్ ఈ రోజు జరుగుతోంది.వీటిలో రెండు స్థానాల ఫలితాలు తేలిపోయాయి. వాటి విజేతలు ఎవరో స్పష్టత వచ్చేసింది. ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అలాగే కౌంటింగ్ సైతం కొనసాగుతోంది. అందులో ప్రధానంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో తొలిసారి బీజేపీ బోణి కొట్టింది. బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందారు. కొమురయ్యకు 12,959 ఓట్లు పోలైయ్యాయి. ఇక 12081 ఓట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కొమురయ్య అవలీలగా దాటారు.

# సెంటీమీటర్ తవ్వడం

కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# అయోధ్యపై ఉగ్రకుట్ర

ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు. రెహ్మా?న్‌కు టెర్రరిస్టు సంస్థలతో ఉన్న సంబంధం, అతని టా÷–గ్గ÷ట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు అతడిని గుజరాత్‌కు తరలిస్తు?న్నారు. రెహ్మాన్ అరెస్టుతో భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నమైనట్టు పోలీసులు చెబుతున్నారు. కాగా ఉగ్రవాదుల జాడ కోసం గుజరాత్ ఏటీఎస్ చేపట్టిన సెర్చింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. అబ్దుల్ రెహ్మాన్ అరెస్ట్ ద్వారా అయోధ్య రామాలయంపై దాడికి కుట్ర పన్నినట్లు బయటపడటంతో అయోధ్యలో హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రామాలయం దగ్గర భద్రతను పటిష్టం చేశారు.

# 100 శాతం సీట్లను

చేసుకున్నట్టు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

రెండు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి.. తెలంగాణలో 2 టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 70 మంది అభ్యర్థులు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 90 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ 6 ఎమ్మెల్సీ స్థానాలకు ఉదయం లెక్కింపు చేపట్టారు. చెల్లు బాటు అయిన ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. కరీంనగర్– మెదక్– నిజామాబాద్–ఆది లాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం సహా ఉపా ధ్యాయ నియోజకవర్గానికి కరీంనగర్‌లోని అం బేద్కర్ ఇండోర్ స్టేడియంలో.. వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ నియోజ కవర్గానికి నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదా ములో కౌంటింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఉత్తరాంధ్ర ఉపా ధ్యాయ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు విశాఖప ట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో.. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గానిది ఏలూరులోని వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో, కృష్ణా–గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గుంటూరు ఏసీ కాలేజీలో కొనసాగుతోంది.

# అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమో÷–డలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా–2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్సునూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

# కొత్త దంపతులు త్వరగా

నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్ప లేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంప దతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియో జకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అం శంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్రప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అసమర్థ కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి,ఫిబ్రవరి3:** అసమర్థ కాంగ్రెస్ పాలనతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో సోమవారం ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు. కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయించడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. అదేవిధంగా సారంగాపూర్ మండలంలోని రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.

# కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి3:** ఏపీ, తెలంగాణలో హోరాహోరీగా సాగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నల్లగొండలో వరంగల్– ఖమ్మం–నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానం ఓట్ల లెక్కింపు జరగనుంది. కరీంనగర్– మెదక్–ఆదిలాబాద్– నిజామాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం కరీంనగర్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సిబ్బందికి సూచించారు. ఓట్ల లెక్కింపు చేసే హాళ్లలో సీసీ కెమెరాలను, భారీ బందోబస్తు ఏర్పాటు చేశా రు. ఏపీలో.. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా–గుంటూరు జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ స్థానాలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. గుంటూరులోని ఏసీ కాలేజీలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఏలూరులోని సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరగనుంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ఆంధ్రా యూనివర్శిటీ ఈఈఈ బిల్డింగ్ లో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ స్టార్ట్ కానుంది. మూడు అంచెలుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుండగా ఫలితం తేలడానికి 10 గంటలకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించాల్సిన వస్తే.. ఫలితం మరింత ఆలస్యం కావొచ్చు. తొలి ప్రాధాన్యత ఓటుతోనే విజేత ఎవరో తేలితే.. సాయంత్రం 4 గంటలకే కౌంటింగ్ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇతర ఎన్నికల ఓట్ల లెక్కింపుతో పోల్చితే ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. ఇందులో పోలైన ఓట్లలో చెల్లుబాటు అయిన ఓట్లనే పరిగణనలోకి తీసుకుంటారు. అలా ఆ ఓట్లలో సగానికంటే ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా ఆ అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో ఏ అభ్యర్థి ఈ మార్క్‌ను చేరుకోకపోతే ఎలిమినేషన్ ?ప్రక్రియను ప్రారంభిస్తారు. గెలుపు కోటాకు సరిపడినన్ని ఓట్లు ఎవరికైతే వస్తాయో అప్పటి వరకు మిగతా ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఈ విధంగా మొదటి ప్రాధాన్యత తర్వాత రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. అయితే పోటీ చేసిన అభ్యర్థుల్లో అందరికన్నా మొదటి ప్రాధాన్యత ఓట్లు తక్కువ వచ్చిన అభ్యర్థి నుంచి ఈ ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఈ క్రమంలో అభ్యర్థులు సాధించిన మొదటి ప్రాధాన్యత ఓట్ల జాబితాను తయారు చేస్తారు. ఇలా చివరి అభ్యర్థికి రెండో ప్రాధాన్యత ఎవరికి వేశారనే ఓట్లను లెక్కించి ఆ ఓట్లను ఆయా అభ్యర్థుల ఖాతాలో వేస్తారు. ఇలా కింద నుంచి పై వరకు ఇదే తరహాలో లెక్కించి, ఈ ఓట్లను వారికి కలుపుతూ చివరి అభ్యర్థులను ఎలిమినేట్? చేస్తూ వెళతారు. ఒకవేళ రెండో ప్రాధాన్యత ఓట్లలోనూ మెజార్టీ ఓట్ల మార్కుకు ఏ అభ్యర్థి చేరకపోతే మూడో ప్రాధాన్యత ఓట్లను లెక్కించి ఆ అభ్యర్థులకు ఖాతాలో వేస్తారు. అప్పటికీ ఫలితం తేలకపోతే నాలుగో ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కిస్తారు. ఇలా మెజారిటీ మార్కు సంఖ్యను ఏదో ఒక అభ్యర్థి చేరేవరకు ఎలిమినేషన్?ప్రక్రియ సాగుతుంది. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటముల్లో మొదటి ప్రాధాన్యంతో పాటు ఇతర ప్రాధాన్యత ఓట్లు కూడా చాలా కీలకం అవుతాయి.

# రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడి

**నిజామాబాద్, ఫిబ్రవరి3:** రూ. 10 లంచం తీసుకంటూ ఓ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కన సంఘటన నిజామాబాద్‌లో సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని కవితా కాంప్లెక్స్ రెండవ అంతస్తులో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి కి సంబంధించిన ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ శ్రీరామరాజు సదరు వ్యక్తి వద్ద నుంచి రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశాడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంపై దాడి చేసి లంచం డబ్బులతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న శ్రీరామరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# మత్స్యావతారంలో స్వామివారు

**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి3:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. 3వ రోజు సోమవారం స్వామి వారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి శేష వాహన సేవలో తిరుమాఢ వీధుల్లో ఊరేగారు. సాయంత్రం నిత్యహోమం, చతు స్థానార్చనలు నిర్వహించారు. వైకుంఠంలో స్వామివారికి నిరంతరం సేవా కైంకర్యాలు చేసిన వ్యక్తి అనంతుడు. అతనే ఆది శేషు. అలాంటి ఆదిశేషుడిలో ప్రవాసుదేవుడిలా స్వామివారిని అలంకరించి ఆస్థానం చేశారు.

# 8న హామీలు అమలు చేయకపోతే 10వేల మహిళలు 10వేల గ్రామాల్లోకి వెళ్తారు

**కోటీమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మాటెటుపోయింది..? మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పాత్ర శూన్యం - బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్,ఫిబ్రవరి3:** మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు.జాగృతి మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి....జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ప్రజావాణి అర్జీల కంప్యూటర్ నమోదీకరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రజా వాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ముందుగా కలెక్టరేట్ లోని ప్రజావాణి దరఖాస్తుల నమోదు కంప్యూటర్ సెక్షన్‌కు వెళ్లి అర్జీల నమోదును పరిశీలిం చారు.దరఖాస్తులను స్పష్టంగా కనపడే విధంగా స్కానింగ్ చేయా లని సూచించారు. అనంతరం చేయూత పెన్షన్ సహాయక కేం ద్రం తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,తమ శాఖకు వచ్చిన అర్జీలను మరొకమారు పరిశీలన చేసి,పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని ఆదేశిం చారు. సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ నివాసి తాటి రాములు సర్వే నెంబర్ 113 లో గిరిజనుడైన తన భూమిని గిరిజనేతరులు ఆక్రమించారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్య లు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం కార్పొరేషన్ ప్రకాశ్‌నగర్‌కు చెందిన సి.హెచ్. విజయ్ కుమార్ తన వ్యాపార నిమిత్తం బ్యాంకు నుండి లోన్ మంజూరు చేయించి దివ్యాంగుల కోటాలో మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండి ఇప్పించ గలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ మెప్మా అధికారికి రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన బత్తుల వినయ్ కుమార్ తాను వంద శాతం దివ్యాంగుడినని, దివ్యాంగుల కోటలో తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,మున్సిపల్ కమీషనర్‌కు రాస్తూ అవకా శం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం నివాసిని ఎన్. సుజాత ప్రభుత్వ పాఠశాలల్లో ఏడవ తరగతి వరకు చదువుకున్నానని, కల్లూరు లోని నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో స్వీపర్ పోస్ట్ ఖాళీగా ఉందని దివ్యాంగుల కోటాలో తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,డీఈ ఎన్.ఎస్.పి.కు రాస్తూ అవస రమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ ప్రజా వాణిలో డిఆర్వో పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:**దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ములకపాడు క్రీడా మైదానంలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు ఈ రోజు ముగిశాయి.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచనలు మేరకు దుమ్ము గూడెం పోలీసులు ఏర్పాటుచేసిన ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 68 టీమ్ లు పాల్గొన్నాయి.కొత్తమారేడుబాక మరియు అంజుబాక టీం లు ఫైనల్ కు చేరుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఫైనల్ మ్యాచ్ ను ఆసక్తితో తిల కించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతో పాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ సారథ్యంలో పోలీస్ శాఖ తప్పున ఎన్నో కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా భవిష్యత్తు లో కూడా వివిధ రకాల కార్యక్ర మాలను ఏర్పాటు చేయడం జరు గుతుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పోలీసు శాఖ తరపు న వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇప్పంచ డంతోపాటు,నిత్యం వారికి అందు బాటులో ఉంటూ వారికి కావలసిన సౌకర్యాలను అందించడం జరుగు తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో దుమ్ముగూడెం సిఐ అశోక్, ఇన్స్పెక్టర్స్ అశోక్,ఎస్సైలు వెంకట ప్పయ్య,కేశవ మరియు తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న కొత్త మారేడుబాక ,రెండవ బహుమతి గెలుచుకున్న అంజుబాక టీం లు ఏఎస్పీ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు.

# యాపర్ల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవము



**పెబ్బేరు. 3. మన ప్రజా ప్రతినిధి. వనపర్తి. జిల్లా :**పెబ్బేర్ మండలం, యాపర్ల గ్రామంలోని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నా రు. కలెక్టర్‌గా గీత, ఆర్జేడీ గా శివాణి,మరియు డిఇఓ గా శ్రీలేఖ, ప్రధానోపాధ్యాయురాలు గా శివలక్ష్మి, చక్కగా నిర్వహించారు. విద్యార్థి ఉపాధ్యాయులు చక్కగా భోధించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎం పలుసా శంకర్ గౌడ్ మాట్లాడుతూ, పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. చదువును కష్టపడి చదువకుండా ఇష్టపడి చదవడం వల్లనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. చదువు అంటే పుస్తకాలలో ఉన్న అక్షరాలుకాదు. దేశ సమగ్ర అభివృద్ధికి దోహద పడే విలువలతో కూడిన విజ్ఞానానికి కూడా అందించాలని అన్నారు.తల్లి ఒడి మొదటి బడి అని పెద్దలంటారు.కాబట్టి విద్యా ర్థుల సమగ్ర అభివృద్ధికి ఇంటి నుంచి బీజం పడాలన్నారు. గురు వులు విజ్ఞాన వ్యాప్తికి వారదులు. పరీక్షలకు సిద్ధమవుతున్న వారు పుస్తకాలకు పరిమితం కాకుండా, సామాజిక అవగాహన కూడ అవసరమని గుర్తించాలి.మీలో ప్రతిభ ఉంటే కచ్చితంగా రాణించ గలరు.సమస్యలకు భయపడకుండా లక్ష్యం చేరుకునేందుకు పాటుపడాలి. చదువుకోవాలని ఆశ, ఆసక్తి గలవారికి పేదరికం అడ్డు రాదని, అలా పేదరికంలో జన్మించేవారు ఎందరో కష్టపడి చదువుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, ఆత్మ స్థైర్యంతో ఎదుర్కొని నిలవాలని అప్పుడే విజయం సాధించగలరని అన్నారు. ఒకరి దగ్గర ఉద్యోగం చేసే స్థాయి వారికి,మన చదువు పరి మితం కాకూ డదని.ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగాలని విద్యార్థుల ను ఉద్దేశించి అన్నారు. ఇట్టి కార్య క్రమంలో గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యా వల్లనే ఉన్నత స్థానంలోకి వెలతార ని,పదో తరగతి పరీక్షలో స్వయం పరిపాలనా ద్వారా, స్కూల్ పనితీరును తమ అనుభం ద్వార తెలుసుకుంటారు అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ,నైతిక విలువలు పెంపొంద యన్నారు. న్యాయ నిర్ణేతలుగా మోహినోద్దీన్,గ్రామ పెద్దలు బాబు, స్వరా జ్యం రెడ్డి,ఉపాధ్యాయులు వెంక టేశ్వర్లు, బాలమ్మ,ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ఇందిరమ్మ,రమేష్ ,ఆంజనేయులు, శివాని,అనుష పాల్గొన్నారు.

# కస్తూర్బా బాలికల విద్యాలయం నందు ట్రైనింగ్






**మన ప్రజాప్రతిని ఆందోల్ నియోజకవర్గం రిపోర్టర్ మార్చ్3/:** అల్లాదు ర్గం మండలంలో గల కే,జీ,బీ,వీ ,అల్లాదుర్గ్ లో ట్రైనింగ్ స్కూల్ కార్యక్రమం పి,ఎం,సి,పాఠశాల ముస్లాపూర్ విద్యార్థులు కస్తూర్బా బాలికల విద్యాలయంలో అక్కడి బాలికతో కలిసి పాఠాలు వినడం వారితో ఆటలు ఆడుకోవడం పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించడం జరిగింది .అనంతరం బాలికల సాధకారాంత అంశం గురించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సీఐ రేణుకరెడ్డి ఎంఈఓ ధనంజయ ముస్లాపూర్ రమేష్,సిడిపిఓ చైల్డ్ డెవలప్మెంట్ టాయిలెట్ ఆఫీసర్ పద్మలత,జిసి డిఓ జగదీశ్వరి ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యారాణి ,అడ్వకేట్ ఐశ్వర్య, సంతోష్, కేజీవీబీ ఎస్ఓ స్రవంతి,ముస్లాపూర్ఉపాధ్యాయులు జనార్ధన్,అరుణ, రుక్మిణి,పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ బాలిక లు ధైర్యంగా ఉండాలి కుటుంబ వ్యవస్థలో అందరూ సమానులే బాలుడు బాలిక వేర్వేరు కాదు కుటుంబంలో బాలలను విలువతో పెంచితే బాలికలపై అగత్యాలు జరగవని బాలికలు ఆత్మవిశ్వాసం తో సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండా లని సూచించారు మన ఎదుగుదల వలన తల్లిదండ్రులకు సొంత గ్రామా నికి మంచి పేరు తేవాలని సూచించా రు ఈ కార్యక్రమంలో కేజీబీవో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొమ్మూరు ప్రతాపరెడ్డికి ఎమ్మెల్సీ రావాలని కొమురవెల్లి మల్లన్నకు ముడుపులు కట్టిన కాంగ్రెస్ నాయకులు





**మన ప్రజాప్రతినిధి//కొమురవెల్లి :** కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఎమ్మెల్సీ పదవి రావాలని చేర్యాల పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి వారికి మొక్కులు చెల్లించి ముడుపు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డిసిసి ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి చేర్యాల మండల అధ్యక్షు లు కొమ్ము రవి, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, కొమురవెల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, కొమురవెల్లి దేవస్థానం డైరెక్ట ర్లు అల్లం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ముస్త్యాల యాదగిరి, ఆడేపు నరేందర్, తుమ్మలపల్లి లీలా సంజీవులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ

**పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డా.జి. చిన్నారెడ్డి**



**వనపర్తి జిల్లా 3. మన ప్రజా ప్రతినిధి:**గోపాల్ పేట్ మండలం, జయన్న తిరుమలాపురం గ్రామంలో, ప్రభుత్వ ఆస్పత్రిని, మరియు, వెటర్నరీ ఆస్పత్రులను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, రికార్డ్ బుక్ లను తనిఖీ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్.జి చిన్నారెడ్డి. అలాగే ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చక్క గా చదువుకొని పాఠశాలకు , గ్రామానికి మంచి గుర్తింపు తేవాలని తెలిపారు.

# పోలీస్ సిబ్బందికి వైద్య పరిక్షలు: ఏ ఆర్ ఏసీపీ





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగుబండి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ వైద్య పరిక్షల శిభిరాన్ని నిర్వహించా మని ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వైద్య పరిక్షలు చేసుకున్నారని తెలిపారు. నిరంతరం పని వత్తిడిలో వుండే పోలీస్? సిబ్బంది శ్రేయస్సు కోసమే ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు కార్యక్రమంలో ఆర్ ఐ అప్పల నాయుడు పాల్గొన్నారు.

# అన్న ప్రసాదానికి వితరణ



**మన ప్రజా ప్రతినిధి//నంద్యాల జిల్లా శ్రీశైలం :** నంద్యాల జిల్లా శ్రీశైలం మార్చి 03.03.2025 శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ. 1,01,116 /-లను శ్రీ వంగాల మోహన్ రెడ్డి, నల్గొండ వారు అందజేశారు.ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు ఎం. మల్లికార్జునకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# ఆర్థిక సహాయం అందించిన యూవ నాయకులు సండ్రుగు శ్రీకాంత్



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 03:**మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన చెంది కృష్ణ మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు సండ్రుగు శ్రీకాంత్ వారి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రేజరర్ బాల్ రెడ్డి ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ గ్రామ నాయకులు భిక్షపతి వెంకట్ రెడ్డి, శ్రీను, గణేష్ , చెంది లక్ష్మణ్ , చెంది రామ్ , వెంకటేష్ ,సాయికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాల ఎమ్మెల్యే ఆకస్మిక తనికి



**మన ప్రజా ప్రతినిధి//తుంగతుర్తి నియోజకవర్గం :**సోమవారం తుంగతుర్తి కేంద్రంలో బాలికల గురుకుల పాఠశాల లో తుంగతుర్తి శాసనసభ సభ్యులు మండల సామెల్ గారు ఆకస్మిత తనిఖీ చేశారు సమయపాలనలో టీచర్లు పాటించకపోవడంలో అధికారులకు ఫోన్ చేశారు 36 మంది టీచర్లు ఉండేవారు అందులో ప్రస్తుతం 5 ఉన్నారు వారిపై కఠిన చర్య తీసుకోవాలని పై అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుంకరి జనార్ధన్ పాల్గొన్నారు

## తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐటియుసి .. ధర్నా కార్యక్రమం చేపట్టారు...






**మన ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా 26 జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలో భాగంగా తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి హాజరై ప్రసంగిచరూ ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ . మణి .జాన్.ఎం శివ కేవై.రాజా ఏ .బాబు వెంకటేష్ .సురేష్ .పి దొరస్వామి మదన్మోహన్ ఇందుమతి .వంశీ .ఉమాపతి గుర్రప్ప .హరి .బాలాజీ తదితరులు పాల్గన్నారు..

## 'విస్తరాకుల్లో భోజనం' వివాదంపై క్లారిటీ ఇచ్చిన మందకృష్ణ

**విజయవాడ :**ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి వార్తల్లో నిలిచారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడి పెళ్లి రిసెప్షన్‌లో జరిగిన ఘటనపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగు తోంది. ఈ వేడుకలో రాజకీయ ప్రముఖు లందరికీ రాగి కంచాల్లో భోజనం వడ్డించగా, మందకృష్ణ మాదిగకు మాత్రమే విస్తరాకులో భోజనం ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలు వైరల్ కావడంతో, మందకృష్ణ స్వయంగా స్పందించి పూర్తి క్లారిటీ ఇచ్చారు.తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. ఈ వివాదంపై స్పందించిన ఆయన, తాను 150 మంది కార్యకర్తలతో కలిసి పెళ్లి రిసెప్షన్‌కు హాజరయ్యానని తెలిపారు. వెంకయ్య నాయుడు బయట ఉంటే స్వయంగా తనను తీసుకెళ్లి వాళ్ల మనవడికి పరిచయం చేయించి ఆశీర్వదింప చేశారని మందకృష్ణ తెలిపారు. తనకు విజయవాడలో ఒక షెడ్యూల్ ప్రకారం మీటింగ్ కు వెళ్లాల్సిన పని ఉండడంతో వీఐపీల కోసం వేచి ఉండకుండా తన కార్యకర్తలతో కలిసి భోజనం చేసి వేడుకను వీడినట్లు వివరించారు. కార్యకర్తలో కలిసి విస్తరాకుల్లో తినకపోతే నాకే అవమానం అంటూ మందకృష్ణ చెప్పుకొచ్చారు."నేను హడావుడిగా వెళ్లిపోయాక వీఐపీలు రాగి కంచాల్లో భోజనం చేశారు. నా తర్వాత జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకుని, నాపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదు. ఇది నా వ్యక్తిగత అవమానం కాదని స్పష్టం చేయా లనుకుంటున్నాను," అని మందకృష్ణ మాదిగ చెప్పారు.ఈ వివాదంపై ఆయన క్లారిటీ ఇవ్వ డంతో ఈ వ్యవహారంలో ఆయనపై జరుగుతున్నదంతా పుకారు అని మరింత స్పష్టతకు వచ్చి ంది. తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, నిజానిజాలను తెలుసుకోవడం ముఖ్యం అని మందకృష్ణ స్పష్టం చేశారు.

## డీకే శివ కుమార్ అవినీతి.. చంద్రబాబు రేవంత్ లపై బీఆర్ఎస్ సంచలన ఆరోపణలు

**కర్ణాటక:**కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌పై ఇటీవల ఎమ్మెల్యే మునిరత్న నాయుడు సంచలన ఆరోపణలు చేశారు. మునిరత్న, లోకాయుక్తకు రాసిన లేఖలో డీకే శివకుమార్... ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు , తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బంధువుల వద్ద కమిషన్ తీసుకొని కర్ణాటకలో కాంట్రాక్టులు ఇప్పిస్తు న్నారని పేర్కొన్నారు.ఈ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ హైకమాండ్ డీకే శివకుమార్‌పై సీరియస్‌గా ఉందని సమాచారం. అయితే ఈ ఆరోపణలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నే క్రిశాంక్ సంచలన ఆరోపణలు చేశారు.కర్ణాటకలో సొంత పార్టీ ఎమ్మెల్యేనే ఆరోపణలు చేస్తే, కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఎంక్వైరీ చేయడం లేదని మన్నే క్రిశాంక్ ప్రశ్నిస్తున్నారు. ఎవరో చనిపోతే కేటీఆర్ ఎందుకు ఈ విషయంలో విచారణ చేయమని అడగట్లేదు అని మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఈ బెంగళూర్ కాంట్రాక్టుల విషయంలో రేవంత్ రెడ్డి తన పై విచారణ చేయమని అడుగుతాడా? అని మన్నే క్రిశాంక్ ప్రశ్నించారు.కేపీసీ కంపెనీకి కర్ణాటకలో రూ. 210 కోట్ల కాంట్రాక్ట్ లభిం చిన విష యాన్ని గుర్తు చేస్తూ, కేపీసీ సీఎండీ అనిల్‌కుమార్ , తెలంగాణ ముఖ్యమంత్రి రేవ ంత్‌రెడ్డి సోద రుడు తిరుపతిరెడ్డి మధ్య ఎలాంటి డీల్ జరిగిందన్నది వెల్లడించాలని మన్నే క్రిశాంక్ ప్రశ్ని ంచారు.ఈ పరిణామాలు కర్ణాటక రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. అది చంద్రబాబు, రేవంత్ రెడ్డికి ముడిపెట్టి బీఆర్ఎస్ సంచలన ఆరోపణలు చేసింది. మరి డీకే శివకుమార్‌పై వచ్చిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చూడాలి.


## సినిమాను చూసి ఆరేళ్ల పాపను చంపేసిన మైనర్

**మహారాష్ట్ర :**ఆరేళ్ల చిన్నారిని హత్య చేసిన ఉదంతంలో నెలకొన్న పీటముడి వీడిపోయింది. అయితే.. ఈ కేసును విచారించిన పోలీసులు సైతం షాక్ తినే అంశాలు విచారణలో వెలుగుచూశాయి. మహారాష్ట్రలోని పాలిఘర్ ప్రాంతానికి చెందిన ఆరేళ్ల బాలిక మిస్సింగ్ కేసు నమోదైంది. ఆరేళ్ల సదరు బాలిక శనివారం సాయంత్రం నుంచి కనిపించట్లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులకు బాధిత బాలికను బంధువైన పదమూడేళ్ల మైనర్ కుర్రాడు తనతో తీసుకెళుతున్న విషయాన్ని గుర్తించారు.అతడ్ని ప్రశ్నించగా పోలీసుల్ని తప్పుదారి పట్టేలా చేశారు. ఇదిలా ఉండగా.. స్థానిక శ్రీరామ్ నగర్ గుట్టలో గుర్తు తెలియని చిన్నారి డెడ్ బాడీ ఉండటం.. మిస్ అయిన చిన్నారేనని గుర్తించారు. దీంతో మరోసారి మైనర్ బాలుడ్ని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. అర్థం లేని సమాధానాలు చెప్పినప్పటికి.. చివరకు అసలు విషయాన్ని వెల్లడించారు.తన బంధువైన ఆరేళ్ల పాపను అందరూ ముద్దు చేయటాన్ని తట్టుకోలేకపోయాడు. ఈర్షకు గురైన అతడు.. బాలీవుడ్ మూవీ రామన్ రాఘవ్ మూవీలోని సీరియస్ కిల్లర్ ను స్ఫూర్తిగా తీసుకొన్నారు. చిన్నారికి మాయ మాటలు చెప్పి తనతో తీసుకెళ్లాడు. గుట్ట మీద తీసుకెళ్లి గొంతు కోసి హతమార్చాడు. ఆ తర్వాత బండరాయితో ఆమె ముఖాన్ని ఛిద్రం చేశాడు. మైనర్ బాలుడు చెప్పిన విషయాల్ని విన్న బాధిత కుటుంబం షాక్ కు గురైంది. తమతో ఉండే ఒక చిన్న పిల్లాడు ఇంత దారుణంగా చిన్నారిని హత్య చేయటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఉదంతం స్థానికంగా సంచలనంగా మారింది.

## బీఎస్పీని చీల్చే కుట్ర.. మేనల్లుడిని సాగనంపిన మాయావతి

**ఉత్తరప్రదేశ్:**'చేసిన డ్యామేజ్ చాలు.. ఇక పార్టీ నుంచి దయచేయు' అంటూ సొంత మేనల్లుడినే బీఎస్పీ నుంచి బహిష్కరించి షాక్ ఇచ్చింది ఆ పార్టీ అధినేత్రి మాయావతి. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తీసుకున్న ఈ సంచలన నిర్ణయం చర్చనీయాంశమైంది. తన రాజకీయ వారసుడిగా ప్రచారం సాగిన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు.

## కొమురవెల్లి మండల కేంద్రంలోని ఐనాపూర్ గ్రామంలో ఘనంగా బీరప్ప కళ్యాణ మహోత్సవం



కళ్యాణ మహోత్సవానికి హాజరైన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**మనప్రజాప్రతినిధి//కొమరవెల్లి:** కొమురవెల్లి మండలం ఐనపూర్ గ్రామంలో శ్రీ బీరప్ప కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాల తో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు పక్కనే తపస్పల్లి రిజర్వాయర్ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయడం లేదని జనగామ నియోజక వర్గంలోని చేర్యాల మద్దూరు దూల్మిట కొమురవెల్లి మండలాలలోని పంటలు ఎండి పోతున్నాయని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి తపస్పల్లి రిజర్వాయర్, లద్నూర్ రిజర్వాయర్, నుండి కాలువలకు నీటిని విడుదల చేసి చెరువులు నింపి పంటలు కాపాడాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళాదినోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

**పీఓడబ్ల్యూ(విముక్తి) రాష్ట్ర నాయకురాలు పెర్క సునిత అధ్యక్షతన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :**మార్చి–8, అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఎత్తిపట్టండి అని ప్రగతిశీల మహిళా(పీఓడ బ్ల్యూ (విముక్తి)) రెండు తెలుగు రాష్ట్రాల కమిటీ సంయుక్తంగా ప్రచు రించిన కరపత్రాలను వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆవిష్క రించారు.మేడ్చల్,కాప్రా,జవహర్ నగర్ బాలాజీనగర్ అంబేద్కర్, జగ్జీవవన్‌రావు విగ్రహాల ముందు పీఓడబ్ల్యూ(విముక్తి)రాష్ట్ర నాయకురాలు అధ్యక్షతన జరిగింది. కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోదీ, అమిత్ షాల ప్రభుత్వం అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక విధానాలతో చట్టబద్ధ రాజ్యాంగ వ్యవస్థలను నీరుగారిస్తున్నారని వివిధ ప్రజాసంఘాల నేతలు ఆగ్రహించారు. మద్య భారతశంలో ఆపరేషన్ ఖగార్ పేరుతో వందలాది మంది ఆదివాసి మహిళ లను, యువకులను, పిల్లలను కేంద్ర, రాష్ట్ర మిలటరీ, పోలీసు బలగాలు కాల్చి చంపుతున్నారని ఆరోపించారు. 2026 లోపల దేశాన్ని మవోయిస్టు రహితంగా మారుస్తామనే పేరిట అమానుష, రాజ్యాంగ వ్యతిరేక విధానాలతో ఆదివాసి ప్రజలపై అధునాతన మైన మరణాయుదాలతో యుద్ధానికి తెగబడిందని మండిపడ్డారు మరోవైపు మతతత్వ, సామ్రాజ్యవాద,కార్పొరేట్ అనుకూల విధా నాలతో విద్వేషపూరితమైన రెచ్చగొట్టే కార్యక్రమాల ద్వారా ప్రజల మౌళిక సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను మరియు అక్కడ లక్షలా దిమంది మిలటరీ బలగాలతో తిష్టవేసిన క్యాంపులను ఎత్తివేయా లని డిమాండ్ చేశారు. మార్చి–1 నుండి 30 వరకు రెండు తెలుగు రాష్ట్రాలలో జరిగే అంతర్జాతీయ శ్రామిక మహిళా దినో త్సవాన్ని జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ(విముక్తి) నాయకు రాలు పి.సునిత విజ్ఞప్తి చేశారు. ఈపై కార్యక్రమంలో ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి, సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బండకింది సింగరాయ గౌడ్,ధక్షిణ భారతదేశ రాజ కీయ సమాఖ్య మహ్మద్ రషీద్ ద్రావిడ, జర్నలిస్టులు మహంకాళి బిక్షు,కొన్నె వేణు ద్రావిడ,బీఎస్పీ బిర్రు యాకస్వామి, టియుజేఏసి శాంతి చర్చల చంద్రన్న ప్రసాద్, సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, తెలంగాణ ఉద్యమ కళాకారులు ఏ.యాదగిరి, డోలక్ యాదగిరి,భహుజన రక్షణ సమితి రామగిరి విజయ్ శంకర్ ప్రజాసంఘాల నేతలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## సజీవ సాక్ష్యం గ్రావెల్ మాఫియా ఆగడాలకు......

**మన ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:** దీనిపై ఒక ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేయెచ్చు.సత్యవేడు నియోజకవర్గంలో సహజ వనరుల దోపిడీ ఏ స్థాయిలో జరిగిందన్నడానికి ఇదే సాక్ష్యం. కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ డీకేటి ,మేత బీడు , ఇతర భూములు వందలాది ఎకరాలు సర్వ నాశనం అవడం కోసమెరుపు.పక్క రాష్ట్రాలు అభివృద్ధి చెందడానికి, పక్క జిల్లాల్లోని రియల్ ఎస్టేట్ ముఠా ఎదగడానికి సత్యవేడు, వరదయ్యపాలెం లోని ఎర్ర బంగారం భూములను సర్వ నాశనం చేసిన వైనం... 15 బి20 సంవత్సరాలలో ఏ స్థాయిలో లుటీ చేశారంటే..వారు ఎర్ర మట్టి, గ్రావెల్ తరలించిన స్థలాలు చెరువుల్ని క్వారీలని తలపించే స్థాయిలో ఉండడం కోసం మేరుపు.... గత ప్రభుత్వాల హయాంలో ఆ స్థాయిలో తరలించాలని వాళ్లకి అనుమతులు ఇచ్చారా అంటే కచ్చితంగా లేదని చెప్పాలి. అయినా ఈ పాపాని కి సహకరించిన పాలకులు, నాయకులది... చూసి చూడనట్లు వదిలేశారో లేక చేతివాటానికి అలవాటు పడ్డారో.. అనుమతులు ఇచ్చిన స్థానిక అధికారులది.తిరిగి లుటీ చేయడానికి ఏ స్థాయిలో





నైన తెగబడ్డానికి మేము సిద్ధం .. అనే స్థాయిలో...... వారు ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం.

**ఏది ఏమైనా**

జరగాల్సిన నష్టం జరిగిపోయింది.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం గుర్తించి నియోజకవర్గంలో అనుమతులు నిరాకరిస్తే.... నియోజకవర్గంలో పేదోడికి నిలువన నీడన్నా దొరుకుతుంది భవిష్యత్తులో వీరు తీసిన అఘాదాల్లో, గుంతల్లో తుఫానులు, విపత్తులు సంభవించి భారీ స్థాయిలో నీరు నిలువ అయితే పక్కనే ఉన్న గ్రామాల లోని ప్రజలు ప్రమాదవశాత్తు అందులో పడి ప్రమాదానికి గురి అయ్యే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయి... అదేవిధంగా మేత కోసం మూగ జీవాలు తిరిగేటప్పుడు ప్రమాదవశాత్తు అందులో పడే ప్రమాదం కచ్చితంగా ఉంది.ఇక్కడ తాత్కాలిక ఆదాయం కాదు ముఖ్యం వెలకట్టలేని భావితరాల భవిష్యత్తు ముఖ్యం అని ప్రభు త్వం ఆలోచించాలని స్థానికులు కోరుతున్నారు.కూటమి ప్రభు త్వం వచ్చిన తరువాత వీరి ఆగడాలు పూర్తిస్థాయిలో నిలిచి పోయాయి.దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తు భవిష్యత్తులో కూడా ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మార్చి 14 న జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

### జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు పిలుపు

**మన ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గం ఏడు మండలాల్లో ఉన్న జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు ఈనెల 14వ తేదీన చిత్రాడ పిఠాపురం నియోజక వర్గం నందు జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్స వం సభను జయప్రదం చేయాలని, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తడ .శ్రీనివాసులు, కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన ,పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించి మార్చి 14 తేదీకి 12 సంవత్సరాలు అవుతుంది పార్టీ



స్థాపించినప్పుడు నుంచి రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల కోసం రాష్ట్రంలో ఉన్న సమస్యలు పై నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర భవిష్యత్తు కోసమే పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ గారి అడుగుజాడలు మనమందరం నడుస్తూ కలిసికట్టుగా ముందుకు సాగుతూ ఆవిర్భావ నుండి అభివృద్ధి వరకు తోడుగా ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,జనసేన నాయకులు,బాలమురళీకృష్ణ, సుబ్ర మణ్యం, విజయ్ కుమార్, రాఘవేంద్రబాబు , సుగంధర్. కోదండరామయ్య, రమేష్, రెడ్డి,శేఖర్, శేఖర్, ఠాగూర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..

## ఏపీలో భవన నిర్మాణదారులకు గుడ్ న్యూస్..! సెల్ఫ్ డిక్లరేషన్ తోనే

**అమరావతి:**ఏపీలో భవన నిర్మాణదారులకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా భవన నిర్మాణ అనుమతుల కోసం గతంలో టౌన్ ప్లానింగ్ అధికారుల చుట్టూ తిరిగి లంచాలు సమర్పిం చుకునే పరిస్థితికి చెక్ పెట్టేందుకు వేగంగా చర్యలు తీసుకుంటున్న మున్సిపల్ శాఖ ఈ మేరకు కీలక అడుగు వేసింది. భవన నిర్మాణ దారుల కోసం కొత్త సాఫ్ట్ వేర్ ను అందుబాటులోకి తెచ్చింది. అంతే కాదు ఇందులో భవన నిర్మాణదారులకు ఆటోమేటిక్ అనుమతుల కోసం అవకాశం కల్పిస్తోంది.రాష్ట్రంలో ఇకపై 18 మీటర్ల ఎత్తు లోపు నిర్మించే భవనాలకు స్వీయ ధ్రువీకరణ పత్రం సరిపోతుందని మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ ఇవాళ ప్రకటించారు. ఈ మేరకు కొత్తగా అందుబాటులోకి తెచ్చిన సాఫ్ట్ వేర్ లో ఆప్షన్ ఇచ్చినట్లు ప్రకటన విడుదల చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులతో సంబంధం లేకుండా సరైన పత్రాలు సమర్పిస్తే ఆటోమెటిక్ గా అనుమతులు పొందవచ్చని మున్సిపల్ మంత్రి తెలిపారు.వాస్తవానికి గత నెలలోనే దీనికి సంబంధించిన జీవో జారీ చేసినా, సాంకేతిక కారణాలతో కొత్త విధానం అందుబాటులోకి రాలేదు.ఇప్పుడు కొత్త సాఫ్ట్ వేర్ అందుబాటులోకి రావడంతో.. రిజిస్టర్డ్ ఇంజినీర్లు,ఆర్కిటెక్ట్ లు యజమానుల సమక్షంలో ఆన్ లైన్ లో సెల్ఫ్ సర్టిఫికేషన్ ఇస్తే చాలని మున్సిపల్ మంత్రి తెలిపారు.

## తణుకులో అఘోరీ హల్ చల్ మహిళలతో అసభ్య ఛాటింగ్ చేసిన వ్యక్తిని..!

**గోదావరి జిల్లా :**తెలుగు రాష్ట్రాల్లో విస్తృత పర్యటనలు చేస్తూ హంగామా చేస్తున్న లేడీ అఘోరీ ఇవాళ ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో హల్ చల్ చేసింది. రాజేష్ నాథ్ అనే వ్యక్తి మహిళలతో అసభ్య ఛాటింగ్ చేస్తున్నాడన్న ఆరోపణలు చేస్తూ ఆయన ఇంటి ముందు నిరసనకు దిగింది. అక్కడితో ఆగకుండా అతన్ని అరెస్ట్ చేయాల్సిందేనంటూ అక్కడికి చేరుకున్న పోలీసులపై ఒత్తిడి చేస్తూ ఆత్మహత్యాయత్నం చేసింది. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## ఉత్తరాంధ్ర టీచర్స్ పోరులో కూటమికి షాక్ పీఆర్టీయూ ముందంజ..!

**ఉత్తరాంధ్ర:**ఏపీలో తాజాగా రెండు గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు మరో టీచర్స్ కోటా ఎమ్మెల్సీ ఎన్నిక కూడా జరిగింది. ఇందులో కృష్ణా–గుంటూరు, గోదావరి జిల్లాల గ్రాడ్యు యేట్ కోటా ఎమ్మెల్సీ స్థానాలతో పాటు ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం కూడా ఉంది. ఈ మూడు సీట్లకు ఇవాళ ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఇందులో తక్కువ ఓట్లు ఉన్న ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఇందులో కూటమికి తొలి రౌండ్ లో ఎదురుదెబ్బ తగిలింది.ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థిగా గాదె శ్రీనివాసులు నాయుడు, కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థిగా పాకలపాటి రఘువర్మ, పీడీఎఫ్ అభ్యర్థిగా విజయగౌరి పోటీ చేశారు. ఈ ముగ్గురి మధ్య జరిగిన త్రిముఖ పోటీలో గాదె శ్రీనివాసులు నాయుడు ముందున్నారు. తొలి రౌండ్ ఓట్ల లెక్కింపులో ఎవరికీ గెలిచేంత ఆధిక్యం రానప్పటికీ శ్రీనివాసులు నాయుడు మాత్రం తన సమీప ప్రత్యర్థి, కూటమి అభ్యర్థి అయిన రఘువర్మ కంటే 400 ఓట్లకు పైగా ఆధిక్యం అందుకున్నారు."ఏపీలో మరో ఎమ్మెల్సీ పోరు–మండలి నోటిఫికేషన్ జారీ.."మొత్తం 20783 ఓట్లకు పోలింగ్ జరగగా.. ఇందులో 19813 ఓట్లు చెల్లేవిగా గుర్తించారు. ఇందులో తొలి రౌండ్ ఓట్ల లెక్కింపులో గాదె శ్రీనివాసులు నాయుడికి 7210 ఓట్లు రాగా.. కూటమి బలపరచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు 6835 ఓట్లు వచ్చాయి. మూడో స్థానంలో ఉన్న పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరికి 5810 ఓట్లు వచ్చాయి. దీంతో ఫలితం రెండో రౌండ్ లోనే తేలనుంది. మొత్తం లెక్కిస్తున్న ఓట్లలో 2.3 శాతం చెల్లనివిగా తేలడం విశేషం.

## పీవీ సునీల్ సస్పెన్షన్ ఆర్ఎస్ ప్రవీణ్, పీవీ రమేశ్ కీలక వ్యాఖ్యలు..!

**అమరావతి:**ఏపీలో వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ ఛీఫ్ గా పనిచేసిన పీవీ సునీల్ కుమార్ ను కూటమి ప్రభుత్వం తాజాగా సస్పెండ్ చేసింది. ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా విదేశీ పర్యటనలు చేసారన్న ఆరోపణలపై క్రమశిక్షణా ఉల్లంఘన కింద ఆయన్ను సస్పెండ్ చేశారు.